క్లుప్తంగా

'విజయ్'లో ఫుడ్ ఫెస్టివల్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ముబారక్‌నగర్‌లో ఉన్న విజయ్ హైస్కూల్‌లో గురువారం ఫుడ్ ఫెస్టివల్, క్రాఫ్ట్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఫుడ్ ఫెస్ట్‌లో భాగంగా ఆరో తరగతి విద్యార్థులు వారి పాఠ్యాంశాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను ఏర్పాటు చేశారు. ఏడో తరగతి విద్యార్థులు క్రాఫ్ట్ మేళాలో భాగంగా పర్సులు, కీ చైన్లు, రబ్బర్ బ్యాండ్లు, చెవి పోగులు, గాజు క్రాఫ్ట్‌లను ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని, కళాభివృద్ధిని వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గీకరణలో గోసంగిలకు అన్యాయం



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణలో గోసంగి కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సంఘం భవనంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామన్నారు. వర్గీకరణలో మాల, మాదిగ కులాల తర్వాత అధిక జనాభా కలిగిన గోసంగి కులాన్ని 23,351 జనాభాగా చూయించడం బాధకరమన్నారు. 2024 లెక్కల ప్రకారం గోసంగి కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెక్కం బాలయ్య, ధర్మపురి, గంగన్న, రమేశ్, బాలకృష్ణ, నరేందర్, మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



నిజామాబాద్ రూరల్: నగరంలోని జిల్లా గ్రంథాలయానికి తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ భగవద్గీత, వివిధ కవులు రాసిన పుస్తకాలు, పద్యాల పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డికి గురువారం అందజేశారు. గ్రంథాలయం లైబ్రేరియన్ తారకం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పుస్తకాలు ప్రతి మనిషి జీవితంలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం చంద్రశేఖర్‌ను అభినందించారు.

నేడు గొర్రెపాటి స్మారక పుస్తక పరిచయ సభ

నిజామాబాద్ సిటీ: పౌర హక్కుల నేత దివంగత గొర్రెపాటి మాధవరావు పుస్తక పరిచయ సభ గురువారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోని మాధవరావు నివాసంలో ఉదయం 11 గంటలకు ఈ పుస్తక పరిచయ సభ జరగనుంది. మాధవరావును స్మరిస్తూ 65 మంది రచయితలు, కవులు స్మారక వ్యాసాలతో కూడిన స్మారక సంచిక విడుదల చేయనున్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు, పౌరహక్కుల నాయకులు, వామపక్ష నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొననున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని సిరికొండ, కొండాపూర్ గ్రామాల్లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సిరికొండలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్, గ్యామ శోభన్, దిగంబర్, రాజ్‌కుమార్, ప్రేమ్, రాజేందర్‌గౌడ్, రాజేశ్వర్, రాము, అసద్, కొండాపూర్‌లో ఆకుల రాములు, ఆకుల జగన్, శ్రీధర్, రాధ, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందూరులో మిలిటరీ ట్రైనీ విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్



పాల్గొన్న మిలిటరీ ట్రైనీ ఇంజినీరింగ్ విద్యార్థులు

- నగరంలో 29 మంది పర్యటన
- నగరపాలనపై అవగాహన కల్పించిన అధికారులు
- క్షేత్రస్థాయిలో పర్యటించిన మిలిటరీ ట్రైనీ ఇంజినీర్లు

నిజామాబాద్ సిటీ: ఢిల్లీకి చెందిన మిలిటరీ ట్రైనీ ఇంజినీరింగ్ సర్వీసెస్ విద్యార్థులు నిజామాబాద్ నగరంలో పర్యటించారు. గురువారం బల్దియా కార్యాలయంలో 29 మంది బృంద సభ్యులకు డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ అవగాహన కల్పించారు. టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, మెప్మా, శానిటేషన్‌పై మున్సిపల్ అధికారులు ఈఈ మురళీమోహన్‌రెడ్డి, మెప్మా పీడీ రాజేందర్, ఏఎంసీ జయకుమార్, టీపీఆర్‌వో చిదుర రమేశ్, టీపీఎస్ అనుపమ వివరించారు.

క్షేత్రస్థాయిలో..

నగరంలో ఇంజినీరింగ్ ట్రైనీ విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. కంఠేశ్వర్‌లో పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్వహణ, దుబ్బలోని వైకుంఠధామం, ఖానాపూర్‌లోని యూజీడీ పనులు, కాలూరులోని మినీ ట్యాంక్‌బండ్, హబీబ్‌నగర్, నిజాంకాలనీలో ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. నాగారంలోని డంపింగ్‌యార్డు, తడిచెత్త–పొడిచెత్త వేరుచేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేయడం, బయోవేస్టేజీ నుంచి ఎరువుల తయారీ, అలీసాగర్‌లోని ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు.

నేడు మెప్మా పరిశీలన

రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం నగరంలో మెప్మా కార్యక్రమాలను పరిశీలించనున్నారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపుల పనితీరు, డ్వాక్రా సంఘాల పనితీరు, వీధివిక్రయదారుల, మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న సంఘాల పనితీరును పరిశీలించనున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలో మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి, మెప్మా పీడీ రాజేందర్, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో జయకుమార్, మున్సిపల్ ప్రాజెక్టు అధికారి చిదుర రమేశ్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ అనుపమ, మేనేజర్ జనార్దన్ తదితరులు ఉన్నారు.



డంపింగ్‌యార్డు వద్ద..



ట్రైనీ బృందంతో మున్సిపల్ అధికారులు

'మాలలను కాంగ్రెస్ నట్టేట ముంచింది'



కేంద్ర మంత్రి, సీఎం దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న నాయకులు

నిజామాబాద్ నాగారం: మాలలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఎస్సీ వర్గీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో గురువారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనంపల్లి ఎల్లన్న, ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ.. గతంలో ఆరు శాతం మాలలకు రిజర్వేషన్ ఉంటే ఇప్పుడు దానిని ఐదు శాతానికి తగ్గించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మాలల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పని చేస్తామన్నారు. మాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వర్గీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వచ్చి నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎడ్ల నాగరాజు, అలుక కిషన్, సిదేవి దాస్, స్వామిదాస్, ఉదయ్‌కుమార్, వినయ్‌కుమార్, నీలగిరిరాజు, గోపుప్రభాకర్, నర్సింగ్, అర్గుల సురేశ్, నారాయణ, గంగాధర్, రాంచందర్, దయానంద్, సాయన్న, సాయిలు పాల్గొన్నారు.

పాల నాణ్యతపై టెస్ట్ చెక్



విజయ డెయిరీ ఫాంలో పాల ఉత్పత్తులను పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: పాల నాణ్యతపై విజయ డెయిరీ లాబోరేటరీ టెస్ట్ చెక్‌ను నిర్వహించినట్లు వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు. గురువారం సారంగాపూర్‌లో గత విజయ డెయిరీ ఫాంలో ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వివిధ రకాల 'పాల నాణ్యతపై టెస్ట్ చెక్' కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో ప్రతి రోజు 50 వేల లీటర్ల పాలు అమ్మకం జరుగుతుంటే, అందులో 42 వేల లీటర్లు ప్రైవేటు డెయిరీలు, ఆరు వేల లీటర్లు విజయ డెయిరీ, మిగతా రెండు వేల లీటర్లు రైతు డెయిరీల ద్వారా పాల అమ్మకం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. ప్రైవేటు పాల డెయిరీలు నాణ్యతా ప్రమాణాలను ప్యాకెట్‌పై ముద్రించిన సమాచారం ప్రకారం లేకపోవడాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు. విజయ డెయిరీ అధికారులు తెలిపిన ప్రకారం జిల్లాలో విజయ డెయిరీకి రైతుల నుంచి పాల సేకరణ కేంద్రాలు 120 ఉంటే, ప్రైవేట్ డెయిరీలకు నిజామాబాద్‌లో ఒక్క పాల సేకరణ కేంద్రం లేకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. పాలల్లో అయోడిన్ ఉప్పు నాణ్యతపై అధికారులకు ఫిర్యాదు అందజేశారు. కార్యక్రమంలో పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, వెంకట నర్సింహాశర్మ, రాజుల రామనాథం, పొడపెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆహారం కల్తీపై అవగాహన



గ్రామస్తులతో వినియోగదారుల మండలి సభ్యులు

నిజామాబాద్ రూరల్: రోజురోజుకు పెరుగుతున్న ఆహారం కల్తీపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు. గురువారం మోపాల్ మండలంలోని కులాస్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆహారం కల్తీ, అయోడిన్ ఉప్పు, ప్లాస్టిక్ అంశాలపై వివరించారు. ప్రస్తుతం కల్తీ వినియోగం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అనిల్, రామనాథం, జాకీర్ బేగం, రజిత తదితరులు ఉన్నారు.

ఘనంగా కళాభారతి సాంస్కృతిక సంస్థ వార్షికోత్సవం

నిజామాబద్ రూరల్: నగరంలోని 5వ డివిజన్ బోర్గాం(పి)లో కళాభారతి సాంస్కృతిక సంస్థ ఆరో వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గుత్ప ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి సోమర్తి జలంధర్, తోపారం రవీందర్, రచ్చ ఆనంద్, తలారి నారాయణ, శివయ్య, వేముల విశ్వనాథం, అంబలాల్, దాసరి ఆనంద్, కళాభారతి సభ్యులు పాల్గొన్నారు



వేడుకల్లో పాల్గొన్న కళాభారతి సాంస్కృతిక సంస్థ సభ్యులు

వ్యాధులపై అవగాహన



సిరికొండ: మండలంలోని రావుట్ల జెడ్పీహెచ్ఎస్‌లో నులి పురుగుల నివారణ, కుష్టు వ్యాధిపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 10న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్బెండోల్ మాత్రలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సీహెచ్‌వో సుచిత్ర, సూపర్‌వైజర్ మండోదరి, హెచ్ఎం శ్రీనివాస్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు రుక్మిణి, జమున పాల్గొన్నారు.

కొండూర్‌లో ఉచిత వైద్యశిబిరం



నిజామాబాద్ రూరల్: మండలంలోని కొండూర్‌లో వాయుపుత్ర యువజన సంఘం, ఎన్‌వైకే సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. నగరంలోని సన్‌రైజ్ ఆస్పత్రి వారు 150 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, యూత్ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి



సిరికొండ: వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలంటు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలిపారు. 61 ఏళ్లు దాటిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. వివిధ గ్రామాలకు చెందిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

బాధితులకు సరుకుల పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని దేవనగర్, దేవపల్లి గ్రామాల్లోని కుష్టు వ్యాధి బాధితులకు రిలైబుల్ ట్రస్టు అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా వైద్యాధికారి రాజ్యశ్రీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, వ్యాధి కట్టడికి సరైన మందులు వేసుకోవాలన్నారు. లెప్రసీ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం రమేశ్, జేడీ జాన్‌బాబు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణపై శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న తుకారాం రాథోడ్

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలకు జాతీయ నులిపురుగుల నివారణపై గురువారం శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి తుకారంరాథోడ్ హాజరై మాట్లాడారు. 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 ఏళ్ల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, సులోచన, శంకర్, దేపాల, రాజేందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

డీఎంహెచ్‌వో రాజశ్రీ



ధర్పల్లిలో రోగుల వార్డును పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ధర్పల్లి: ఆస్పత్రిలో రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని డీఎంహెచ్‌వో రాజశ్రీ ఆదేశించారు. గురువారం ధర్పల్లి మండల కేంద్రంలోని సీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల వార్డును పరిశీలించారు. ఆస్పత్రిలో జరుగుతున్న ప్రసవాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలను చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వైద్యులు మౌనిక, నర్సింగ్ ఆఫీసర్ సృజన, సిబ్బంది కృష్ణ, మురళి, సంతోష్, సురేశ్, లతా, నవీన్ ఉన్నారు.

సిరికొండలో..



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో రాజశ్రీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అమ్మ ఒడి రికార్డులను తనిఖీ చేశారు. డెలివరీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రోగులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్, సిబ్బంది ఉన్నారు.

యాదగిరి స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

సిరికొండ: విప్లవ ఉద్యమానికి దిక్సూచి అయిన యాదగిరి స్ఫూర్తితో విప్లవ ఉద్యమాలను నిర్మిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యుడు ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని గడ్కోల్‌లో పార్టీ దివంగత నేత యాదగిరి సంస్మరణ సభను గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. యాదగిరి జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణానికి పునాదులు వేసిన మూలస్తంభం లాంటివాడన్నారు. భీంగల్ పాత తాలూకాలో పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా విప్లవ పోరాటాలను నిర్మించిన యోధుడన్నారు. రామకృష్ణ, రమేశ్, రాజేశ్వర్, లింబాద్రి, నడ్పిరాములు, దామోదర్, బాబన్న, రమ, పుష్పలత, గంగామణి, రమేశ్, కిశోర్, అనీస్ పాల్గొన్నారు.

పురాతన ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు



నవీపేట: మండలంలోని జన్నెపల్లి గ్రామంలోని అతిపురాతన శివాలయ పునర్నిర్మాణ చర్యల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా తోగుల(రంగంపేట) పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు గురువారం సందర్శించారు. గ్రామస్తులతో ఈనెల 15న చర్చించి పునర్నిర్మాణ చర్యలకు శ్రీకారం చుడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తెడ్డు పోశెట్టి, సంజీవ్‌రావు, వీరేందర్‌రావు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీలో జిల్లా నాయకులకు చోటు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాకు చెందిన పీడీఎస్‌యూ నాయకులకు రాష్ట్ర కమిటీలో చోటు లభించింది. ఈనెల 4, 5వ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీడీఎస్‌యూ జనరల్ కౌన్సిలింగ్ సమావేశం జరిగింది. ఇందులో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. జిల్లాకు చెందిన ఎం నరేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, కర్క గణేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా అనిల్ కుమార్, అషుర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గణేశ్ పేర్కొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

నవీపేట: కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామ కమిటీల్లో చురుకైన కార్యకర్తలకు స్థానం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్‌లో శిక్షణ

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని హైస్కూల్‌లో స్వచ్ఛంద సంస్థ హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రాయింగ్ శిక్షణ కేంద్రాన్ని కో–ఆర్డినేటర్ కొత్తపల్లి రమేశ్ గురువారం ప్రారంభించారు. 6, 7, 8 తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం రెండు గంటల పాటు డ్రాయింగ్‌లో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. 40 రోజుల శిక్షణ పూర్తయిన అనంతరం సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని వివరించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	86,800	వెండి(కిలో)	99,500
22 క్యారెట్స్	80,105		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 తండేల్(తెలుగు)-11.00 1.45 4.40 7.35 10.30
- స్క్రీన్-2 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.30, 7.30
- స్క్రీన్-3 పట్టుదల(తెలుగు)-11.00,1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-2 పట్టుదల(తెలుగు)-10.05,1.15, 4.25,7.35,10.45
- స్క్రీన్-3 స్కై ఫోర్స్(హిందీ)-10.15 డాకు మహారాజ(తెలుగు)-1.00, 7.20 దేవా(హిందీ)-4.05, 10.25
- స్క్రీన్-4 దేవా(హిందీ)-10.00, 7.10 స్కై ఫోర్స్(హిందీ)-1.15, 10.25 మదగజరాజ(తెలుగు)-4.00

- లలితామహల్ తండేల్(తెలుగు)
- దేవి పట్టుదల (తెలుగు)
- నటరాజ్ బాదాస్ రవికుమార్(హిందీ)-
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)